# విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

6-3-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 185

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు: కేటీఆర్

- బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్
- ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్
- సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్

2లో

## తెలంగాణ కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా

- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లను మారుస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు
- తెలంగాణ గవర్నర్‌గా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నియామకం
- ప్రస్తుత తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ
- ఢిల్లీ మరియు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ల స్థానాల్లోనూ మార్పులు






# యుద్ధంతో భారత్‌కు ఇబ్బందే!

### ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ దాడితో చమురు ధరలపై తీవ్ర ప్రభావం

పశ్చిమాసియాలో ఎగసిపడుతున్న యుద్ధజ్వాలల ప్రభావం.. ఊహించినట్లుగానే ప్రపంచ ఆర్థిక నాడి అయిన చమురు ధరలపై పడింది. అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం 73 డాలర్లుగా ట్రేడవుతున్న బ్రెంట్ రకం బ్యారల్ ముడి చమురు ధర త్వరలోనే 100 డాలర్లకు చేరినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఇదే జరిగితే మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయ్యే ప్రమాదం ఉంది. చమురు దిగుమతులపై భారీగా ఆధారపడే భారత్ పైనా దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది.

- 100 డాలర్ల దిశగా బ్యారెల్ చమురు!
- హోర్ముజ్ జల సంధిని మూసివేసిన ఇరాన్
- సగం భారత చమురు దిగుమతులకు బ్రేక్
- ప్రస్తుతం రెండు నెలలకు సరిపడా ఉన్న క్రూడాయిల్
- యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే ఇబ్బందులే
- రష్యా నుంచి కొనుగోలు చేయకుండా ట్రంప్ ఆంక్షలు
- మోదీ సర్కారుకు కత్తిమీద సామే

ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో )

ఇరాన్ పై ఇజ్రాయెల్-అమెరికా చేస్తున్న యుద్ధం కేవలం ఇద్దరు బద్ధశత్రువుల మధ్య ఘర్షణ మాత్రమే కాదు.. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునాదులను కదిలించే పెను సంక్షోభానికి నాంది. ఈ ఉద్రిక్తతలు అంతర్జాతీయ వాణిజ్య మార్గాలను, ముఖ్యంగా చమురు సరఫరా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తూ, గ్లోబల్ మార్కెట్లను అనిశ్చితిలోకి నెట్టాయి. భారత్ వంటి చమురు దిగుమతులపై




2లో

## పరుగుల వరదతో ఫైనల్లోకి

- టి20 ప్రపంచకప్‌లో తుది పోరుకు భారత్
- సెమీస్‌లో 7 పరుగులతో ఇంగ్లండ్‌పై గెలుపు
- మళ్లీ చెలరేగిన సంజు సామ్సన్
- బెతెల్ శతకం వృథా
- ఆదివారం న్యూజిలాండ్‌తో ఫైనల్


భారత జట్టు స్కోరు 253 పరుగులు... ఇందులో 18 ఫోర్లు, 19 సిక్స్‌లు.. వరల్డ్ కప్ చరిత్రలో ఏ జట్టూ కూడా ఇంత లక్ష్యాన్ని ఛేదించలేదు. ఇక గెలుపు లాంఛనమే, ఫైనల్ చేరడం ఖాయమనే అనిపించింది. కానీ ఇంగ్లండ్ కూడా ఏమాత్రం తగ్గలేదు. భారీ స్కోరును చూసి బెదిరిపోకుండా ఆ జట్టు కూడా 21 ఫోర్లు, 15 సిక్స్‌లతో ఆఖరి వరకూ పోరాడింది... కానీ అదృష్టవశాత్తూ టీమిండియా అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో చివరకు 7 పరుగులతో సూర్యకుమార్ బృందం గట్టెక్కింది.



## జగన్ జీతం తీసుకోవడం లేదు

- వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరు కాకపోవడంపై అయ్యన్నపాత్రుడు అసహనం
- గవర్నర్ ప్రసంగం రోజున సభలో కాసేపు ఉన్నంత మాత్రాన అది పూర్తి హాజరు కాదని వ్యాఖ్య
- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యం కాదన్న స్పీకర్

# సింఘ్వీ, వేం ఎన్నిక ఏకగ్రీవమే!



- సంఖ్యాబలం లేక రాజ్యసభ పోటీలో నిలవని ప్రతిపక్ష బీఆర్ఎస్
- ఎమ్మెల్యేలెవరూ బలపరచకుండానే స్వతంత్ర అభ్యర్థిగా ఒకరి నామినేషన్
- నేడు స్క్రూటినీలో తిరస్కరణకు గురవుతుందన్న అసెంబ్లీ వర్గాలు
- సీఎం సమక్షంలో నామినేషన్లు వేసిన సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి.. ఎన్నిక లాంఛనమే


హైదరాబాద్: తెలంగాణ నుంచి రాజ్యసభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. కాంగ్రెస్ పార్టీ వారిద్దరినీ రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేయగా గురువారం శాసనసభ ప్రాంగణంలో ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. తగినంత సంఖ్యాబలం లేనందున బీఆర్ఎస్ రాజ్యసభ ఎన్నికల బరిలో ఎవరినీ పోటీకి నిలపలేదు. సాయి అనే వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినప్పటికీ 10 మంది ఎమ్మెల్యేలు బలపరచాలనే నిబంధనను పాటించని కారణంగా ఆయన అభ్యర్థిత్వం శుక్రవారం

2లో



## రాజ్యసభకు నితీశ్ నామినేషన్

- బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా
- బిహార్‌లో మొత్తం ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు
- సీఎం పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నితీశ్ ప్రకటన
- కొత్త ప్రభుత్వానికి తన సహకారం ఉంటుందని వెల్లడి



## జనాభా నియంత్రణ కాదు.. ఇప్పుడు నిర్వహణే ముఖ్యం

- ఒకరు వద్దు.. ముగ్గురు ముద్దు.. మారిన పరిస్థితులకు తగ్గట్టు కొత్త నినాదం
- రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోవడం భవిష్యత్తుకు ప్రమాదకరమని వెల్లడి
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తామని ప్రకటన
- తెలుగు జాతి శక్తిమంతంగా ఉండాలంటే జనాభా 5 కోట్లకు తగ్గకూడదని ఉద్ఘాటన

గతంలో జనాభా పెరిగితే ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల రీత్యా విధానాలు మార్చుకున్నాం... అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి అసెంబ్లీ వేదికగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ ప్రకటనపై జరిగిన చర్చలో సీఎం

## జగన్ జీతం తీసుకోవడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు గైర్హాజరవుతుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్రంగా స్పందించారు. ఈరోజు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల గురించి గళం విప్పుతారని ఓట్లు వేసి గెలిపిస్తే, సభకు రాకుండా పారిపోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని మండిపడ్డారు. సభకు హాజరుకాకుండా కేవలం బయట ఉంటూ జీతభత్యాలు తీసుకోవడం నైతికంగా సరికాదని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలంతా జీతాలు తీసుకుంటున్నారని, ఆ పార్టీ అధినేత జగన్ మాత్రం జీతం తీసుకోవడం లేదని చెప్పారు. కేవలం గవర్నర్ ప్రసంగం రోజున వచ్చి కాసేపు నిరసన తెలిపి వెళ్లినంత మాత్రాన అది పూర్తిస్థాయి హాజరు అనిపించుకోదని స్పీకర్ స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం వరుసగా 65 రోజుల పాటు సభకు అనుమతి లేకుండా గైర్హాజరైతే ఆ సభ్యులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని, వారికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే ప్రజా ప్రతినిధులను 'రీకాల్' చేసే హక్కు ప్రజలకు ఉండాలని, దీనిపై చట్ట సవరణలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్య కేవలం ఏపీకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా చట్టసభల గౌరవాన్ని కాపాడటానికి లోక్‌సభ స్పీకర్‌ను కలిసి చర్చిస్తానని తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీలో ప్రతి ఎమ్మెల్యే సీటు వద్ద ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సభ్యుల హాజరును కచ్చితంగా నమోదు చేస్తున్నామని, దీని ద్వారా ఎవరు ఎంతసేపు సభలో ఉన్నారో రికార్డు అవుతుందని స్పీకర్ వివరించారు. నిబంధనల ప్రకారం కనీసం 10 శాతం సీట్లు (18 మంది ఎమ్మెల్యేలు) ఉన్న పార్టీకి మాత్రమే ప్రతిపక్ష హోదా లభిస్తుందని, కేవలం 11 సీట్లు ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదని అయ్యన్న పాత్రుడు మరోసారి తేల్చిచెప్పారు.

## తెలంగాణ కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లను బదిలీ చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 5న వెలువడిన తాజా ఉత్తర్వుల ప్రకారం.. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు. ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ పదవిలో మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివ ప్రతాప్ శుక్లాను తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమించారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా వ్యవహరించిన జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ చేశారు. రాష్ట్రపతి ఆమోదంతో ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వచ్చాయి. పరిపాలనా సౌలభ్యం, వ్యూహాత్మక కారణాల దృష్ట్యా ఈ మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన గవర్నర్లు త్వరలోనే ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

**రాజ్యసభకు నితీశ్ నామినేషన్**

పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ సహా ఐదుగురు గురువారం ఎన్డీయే తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. జేడీయూ చీఫ్‌గా ఉన్న నితీశ్ కుమార్, జనవరిలో బీజేపీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన నబీన్‌లు ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో విధాన సభ సెక్రటేరియట్‌లో అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్లు వేసిన ఎన్డీయే అభ్యర్థుల్లో జేడీయూకు చెందిన కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, ఆర్‌ఎల్‌ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివేశ్ కుమార్ ఉన్నారు. వీరితోపాటు ఆర్జేడీ బలపరిచిన సిట్టింగ్ ఎంపీ, వ్యాపారవేత్త అమరేంద్ర ధారి సింగ్ సైతం నామినేషన్ వేశారు. ఆయన వెంట ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఉన్నారు. సీఎం నితీశ్ కుమారుడు నిశాంత్ కుమార్ క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా వార్తలు గుప్పుమన్న రెండు రోజుల్లోనే నితీశ్ రాజ్యసభకు నామినేషన్ వేయడం గమనార్హం. నితీశ్ కుమార్ రాజీనామాతో సీఎం పదవిని బీజేపీ నేత చేపడతారని భావిస్తున్నారు. అదేవిధంగా, ఇంజనీరింగ్ పట్టభద్రుడైన 40 ఏళ్ల నిశాంత్ కొత్త ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా చేరుతారని అంటున్నారు. సీఎం రేసులో ఉన్న వారిలో ప్రస్తుత డిప్యూటీ సీఎం సమ్రాట్ చౌదరి పేరు గట్టిగా వినిపిస్తోంది. గతేడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్డీయేను అఖండ విజయం వైపు నడిపించిన నితీశ్ రాజీనామాతో బీజేపీ నేత ఒకరు ఆ పదవిని చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఆ పార్టీ అభ్యర్థి సీఎం పదవిని చేపట్టని ఏకైక హిందీ రాష్ట్రం బిహార్. అయితే, నితీశ్ నిర్ణయాన్ని నిరసిస్తూ జేడీయూ కార్య కర్తలు ఆయన నివాసం వద్దకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. 'రాష్ట్ర రాజకీయాలను వదిలి రాజ్యసభకు వెళ్లా లని నితీష్ తీసుకున్న నిర్ణయం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఆయన నిర్ణయంపై పార్టీ కార్యకర్తలు సంతోషంగా లేరు. ఆయన సీఎంగా కొనసాగాలి' అని రాష్ట్ర సున్నీ వక్ఫ్ బోర్డు చైర్మన్, జేడీ(యూ) నేత అల్హాజ్ మొహమ్మద్ ఇర్షాదుల్లా అన్నారు. నితీశ్ ట్వీట్ చూడగానే ఆయన రాసింది కాదని తేలిపోయింది. అది ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశమని అర్థ మైందని ఆర్జేడీ మరో నేత మనోజ్ ఝా వ్యాఖ్యానించారు.

## విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు: కేటీఆర్


(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ రూ.16 వేల కోట్లతోనే ఆ పనులు చేయవచ్చని అన్నారు. మూసీ సుందరీకరణ పనులను తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని అన్నారు. పైగా ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. హామీల అమలు కోసమే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు.

# యుద్ధంతో భారత్‌కు ఇబ్బందే!

(మొదటి పేజీ తరువాయి)

ఆధారపడే దేశాలకు ఈ పరిణామాలు పెను సవాలుగా మారనున్నాయి. చమురు ధరలు పెరగడమంటే కేవలం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం మాత్రమే కాదు, అది ద్రవ్యోల్బణ చక్రానికి ఆజ్యం పోయడమే. రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయి, ఇది సామాన్యుడి వినియోగ సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ముడిసరుకు ఖర్చులు పెరగడం వల్ల కార్పొరేట్ లాభదాయకత క్షీణించి, అది స్టాక్ మార్కెట్లలో భారీ అమ్మకాల ఒత్తిడికి దారితీస్తుంది. స్వల్పకాలంలో మార్కెట్లు అస్థిరతకు లోనవుతాయి.



**భారత్ చమురు సరఫరాలో సగానికి బ్రేక్**

అమెరికా-ఇజ్రాయెల్ దాడితో ఊహించినట్టే ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. దీంతో మన దేశం రోజూ దిగుమతి చేసుకునే 50 లక్షల బ్యారళ్ల చమురు సరఫరాలో సగానికి బ్రేక్ పడింది. ఇదే సమయంలో సౌదీ అరేబియా, కువైట్, ఇరాన్, ఇరాక్, యూఏఈ, ఖతార్ దేశాలకు జరిగే మన ఎగుమతులకూ బ్రేక్ పడనుంది. అయితే మన దేశ చమురు అవసరాలకు ఇప్పటికిప్పుడు పెద్దగా వచ్చే ముప్పేమీ లేదని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, కర్ణాటకలోని మంగళూరు, పాడూరుల్లోని వ్యూహాత్మక చమురు నిల్వల కేంద్రాల్లో రెండు నెలల దేశ అవసరాలకు సరిపడా ముడి చమురు (క్రూడాయిల్) నిల్వలు ఉన్నాయి. దీనికి తోడు దేశంలోని పెట్రోలియం రిఫైనరీల వద్ద 15 రోజుల అవసరాలకు సరిపడా పెట్రో ఉత్పత్తుల నిల్వలు ఉన్నాయి. దీంతో ఈ ఉద్రిక్తతలు ఎంత తీవ్రమైనా మరో రెండు నెలల వరకు మన దేశ ముడి చమురు, పెట్రో ఉత్పత్తుల అవసరాలకు ఢోకా ఉండదని భావిస్తున్నారు. అయితే ఎల్‌ఎన్‌జీ, ఎల్‌పీజీ సరఫరాలకు మాత్రం బ్రేక్ పడి వాటి ధరలు చుక్కలంటే ప్రమాదం కనిపిస్తోంది.

**ప్రత్యామ్నాయాలు చూసుకోవాల్సిందే..**

భారత ముడి చమురు దిగుమతుల్లో దాదాపు 45 శాతం పశ్చిమాసియా దేశాలైన సౌదీ అరేబియా, ఇరాక్, కువైట్, యూఏఈ దేశాల నుంచి వస్తోంది. అమెరికా ఆంక్షలతో ఇరాన్ నుంచి దిగుమతులు దాదాపుగా ఆగిపోయా యి. అయితే ఇప్పుడు ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో సౌదీ అరేబియా, ఇరాక్, కువైట్, యూఏఈ నుంచి వచ్చే దిగుమతులకూ బ్రేక్ పడింది. దీంతో మన దేశంలో ప్రత్యామ్నాయాలు చూసుకోక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. అమెరికా, రష్యా, వెనెజువెలా, బ్రెజిల్ నుంచి దిగుమతి చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ దేశాల నుంచి కొనుగోలు చేసే ముడి చమురు మన దేశానికి చేరేందుకు ఎంత లేదన్నా 30 నుంచి 45 రోజుల సమయం పడుతుంది. అదే గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటే 5 నుంచి 7 రోజుల్లో భారత రేవులకు చేరుతుంది. అయితే ఈ దేశాలు మన రోజువారీ చమురు దిగుమతులైన 50 లక్షల బ్యారళ్ల సగం మొత్తాన్ని భర్తీ చేయగలవా? అన్నది పెద్ద ప్రశ్న.

**మళ్లీ రష్యాను ఆశ్రయించాల్సిందే?**

వాణిజ్య ఒప్పందం కోసం ట్రంప్ సర్కారు ఒత్తిడికి లొంగి మన దేశం ఇప్పటికే రష్యా చమురు దిగుమతులను భారీగా తగ్గించింది. ఇప్పుడు తిరిగి రష్యాను ఆశ్రయించడం ఒక్కటే సరైన మార్గంగా కనిపిస్తోంది. దీనికి తోడు పెద్దమొత్తంలో చమురు నిల్వలతో అనేక రష్యా నౌకలు కొనుగోలుదారుల కోసం అరేబియా, హిందూ మహాసముద్రంలో వేచి చూస్తున్నాయి. అయితే ట్రంప్ సర్కారు ఇందుకు మన దేశాన్ని అనుమతిస్తుందా? లేదా? అనేది పెద్ద ప్రశ్న. ఈ పరిస్థితుల్లో మోదీ సర్కారు ఏం చేస్తుందన్నది చూడాల్సి ఉంది.

## జనాభా నియంత్రణ కాదు.. ఇప్పుడు నిర్వహణే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘంగా ప్రసంగించారు. ఒకప్పుడు జనాభా నియంత్రణే పరమావధిగా భావించిన తాము, నేడు జనాభా నిర్వహణ (పాపులేషన్ మేనేజ్ మెంట్) వైపు ఎందుకు అడుగులు వేయాల్సి వచ్చిందో సవివరంగా తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) ప్రమాదకర స్థాయిలో 1.5కి పడిపోయిందని సీఎం గణాంకాలతో సహా వివరించారు. ఇదే ధోరణి కొనసాగితే దక్షిణాది రాష్ట్రాల్లో నెగెటివ్ గ్రోత్ నమోదవుతుందని, భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగితే రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకునే జనాభా నిర్వహణ విధానాన్ని తెరపైకి తెచ్చామన్నారు. గతంలో మాల్థూషియన్ థియరీ ప్రకారం జనాభా విపరీతంగా పెరిగితే ప్రకృతి వైపరీత్యాలు, కరవు కాటకాలు వస్తాయనే భయం ఉండేదని, అందుకే ఆనాడు కఠినమైన జనాభా నియంత్రణ చర్యలు చేపట్టామని చంద్రబాబు గుర్తు చేశారు. 96-97 ప్రాంతంలో ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం 'బ్రేక్ సైలెన్స్' అంటూ ప్రచారాలు నిర్వహించామని, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక విప్లవం, కుటుంబ నియంత్రణ చర్యలతో సామాజికంగా ఎన్నో విజయాలు సాధించామని తెలిపారు. అయితే, నాడు తీసుకున్న ఆ చర్యల ఫలితంగా ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తారుమారైందని, ప్రస్తుతం జనాభా తగ్గుదల అనేది కొత్త సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు ఒకరు వద్దు.. ఇద్దరు ఒకే.. ముగ్గురు ముద్దు" అనే కొత్త నినాదాన్ని తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని చంద్రబాబు పేర్కొన్నారు. చైనా కేవలం ఒక్క సంతానం విధానంతో ఇప్పుడు వృద్ధాప్య జనాభాతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోందని ఉదహరించారు. ఈ క్రమంలోనే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకం వర్తింపజేస్తామని ప్రకటించారు. కుటుంబంలో ఎక్కువ మంది సభ్యులు ఉండేలా, మైక్రో ఫ్యామిలీస్ స్థానంలో ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. పెద్ద కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎక్కువ ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులపైనా సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బాల్య వివాహాలు సమస్యగా ఉండేవని, ఇప్పుడు ఆలస్యంగా వివాహాలు చేసుకోవడం వల్ల సంతానలేమి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.

## సింఘ్వీ, వేం ఎన్నిక ఏకగ్రీవమే!

స్క్రూటినీలో తిరస్కరణకు గురవుతుందని అసెంబ్లీ వర్గాలు తెలిపాయి. దీంతో రాష్ట్రం నుంచి రాజ్యసభకు పార్టీ హైకమాండ్ ప్రతిపాదించిన సింఘ్వీ రెండోసారి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్నేహితుడు వేం నరేందర్‌రెడ్డి రాజ్యసభలో అడుగుపెట్టడం లాంఛనం కానుంది. కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్రం నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపికైన అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి ఉదయం 10:30 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి శాసనసభకు వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీకి రాగా ఆయనతో కలిసి వెళ్లి మరో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి అందజేశారు. సింఘ్వీ మూడు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా వేం నరేందర్‌రెడ్డి నాలుగు సెట్లు దాఖలు చేశారు. మిత్రపక్షంగా ఉన్న ఎంఐఎం నుంచి నామినేషన్ల దాఖలు కార్యక్రమానికి హాజరైన ఎంఐఎం ఎమ్మెల్యేలు అహ్మద్ బిన్ బలాలా, జుల్ఫికర్ అలీ ఒక సెట్ నామిషన్ పత్రాలపై సంతకాలు చేశారు. ఊహించినట్లుగానే బీఆర్ఎస్ రాజ్యసభ బరిలో అభ్యర్థిని దించలేదు. రాజ్యసభ సభ్యత్వాన్ని పొందేందుకు అవసరమైన 40 మంది శాసనసభ్యుల బలం లేకపోవడంతో పోటీ చేయలేదని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

నామినేషన్ దాఖలు అనంతరం వేం నరేందర్‌రెడ్డితో కలిసి గాంధీ భవన్‌కు వచ్చిన అభిషేక్ మను సింఘ్వీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. అనంతరం సింఘ్వీ తెలంగాణ తరఫున రాజ్యసభకు రెండోసారి వెళ్లనుండటాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. రెండోసారి తెలంగాణ నుంచి ఎంపీగా తనను ఎంపిక చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నుంచి రాజ్యసభకు వెళ్లడం ఆనందంగా ఉందని.. ఇప్పటివరకు ఎలా పనిచేశానో, భవిష్యత్తులోనూ అలాగే పనిచేస్తానన్నారు. రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధుల కోసం పోరాడుతానని పేర్కొన్నారు. తనను రాజ్యసభకు ఎంపిక చేసిన రేవంత్‌రెడ్డి, మహేశ్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుమారుడి పెళ్లికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డిలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# పరుగుల వరదతో ఫైనల్లోకి

ముంబై: టి20 వరల్డ్ కప్‌ను నిలబెట్టుకునే ప్రయత్నంలో భారత జట్టు ఒకే ఒక్క అడుగు దూరంలో నిలిచింది. వరుసగా రెండోసారి మన టీమ్ తుది పోరుకు అర్హత సాధించింది. గురువారం వాంఖెడే మైదానంలో హోరాహోరీగా సాగిన రెండో సెమీఫైనల్ సమరంలో 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి భారత్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది.'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సంజు సామ్సన్ (42 బంతుల్లో 89; 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా... శివమ్ దూబే (25 బంతుల్లో 43; 1 ఫోర్, 4 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 39; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక పరుగులు సాధించారు. అనంతరం ఇంగ్లండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసి ఓడిపోయింది. జాకబ్ బెతెల్ (48 బంతుల్లో 105; 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీతో పోరాడినా జట్టుకు ఓటమి తప్పలేదు. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతుంది. భారత్, కివీస్ మధ్య టి20 వరల్డ్ కప్ ఫైనల్ జరగడం ఇదే తొలిసారి.




ఓపెనర్ అభిషేక్ శర్మ (9) మరోసారి విఫలమైనా... సామ్సన్, ఇషాన్ భాగస్వామ్యంతో భారత్ దూసుకుపోయింది. ఆర్చర్ తొలి ఓవర్లో వరుసగా 4, 6 కొట్టిన సామ్సన్ అతని రెండో ఓవర్లో కూడా 2 ఫోర్లు, సిక్స్ బాదాడు. మరోవైపు ఇషాన్ కూడా మూడు ఫోర్లు కొట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 67 పరుగులకు చేరింది. డాసన్ ఓవర్లో భారీ సిక్స్‌తో 26 బంతుల్లో సామ్సన్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకోగా, స్యామ్ కరన్ ఓవర్లో ఇద్దరూ కలిసి 20 పరుగులు రాబట్టారు. రెండో వికెట్‌కు 45 బంతుల్లో 97 పరుగులు జోడించిన తర్వాత ఎట్టకేలకు ఇషాన్‌ను రషీద్ అవుట్ చేశాడు. అయితే స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కొనే వ్యూహంతో బ్యాటింగ్‌లో ముందుగా దూబేను పంపిన భారత్ ఫలితం రాబట్టింది. రషీద్ ఓవర్లో 2 భారీ సిక్స్‌లతో అతను చెలరేగాడు. ఆ తర్వాత ఆర్చర్ ఓవర్లో మరో రెండు సిక్స్‌లు బాదిన సామ్సన్ మరింత దూకుడుగా ఆడే ప్రయత్నంలో వెనుదిరిగాడు. సూర్యకుమార్ (11) ఎక్కువసేపు నిలవలేకపోగా, ఒవర్టన్ ఓవర్లో హార్దిక్ పాండ్యా (12 బంతుల్లో 27; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మూడు ఫోర్లు కొట్టాడు. ఆర్చర్ వేసిన 19వ ఓవర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21; 3 సిక్స్‌లు) ఏకంగా మూడు భారీ సిక్సర్లతో రెచ్చిపోయాడు. 20వ ఓవర్లో పాండ్యా మరో 2 సిక్స్‌లు కొట్టడంతో స్కోరు 250 దాటింది. ఆఖరి 5 ఓవర్లలో భారత్ 76 పరుగులు సాధించడం విశేషం. భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఆరంభంలోనే ఫిల్ సాల్ట్ (5) వికెట్ కోల్పోయింది. జోస్ బట్లర్ (17 బంతుల్లో 25; 4 ఫోర్లు, 1 సిక్స్), హ్యారీ బ్రూక్ (7), టామ్ బాంటన్ (17) కూడా ఎక్కువసేపు నిలవలేకపోయారు. అయితే బెతెల్ మాత్రం పోరాటపటిమ కనబర్చాడు. బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన అతను వరుణ్ చక్రవర్తి ఓవర్లో వరుసగా 6, 6, 6 బాదడం విశేషం.





# ఎస్సీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...

ఆలేరు మార్చి 5 ప్రభాత సూర్య :రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం ఆలేరు మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ని కలెక్టర్ సందర్శించారు. స్కూల్ లో ఎంతమంది విద్యార్థులు చదువు తున్నారని, ఇంటర్మీడియట్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని సంబంధిత ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు . ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని అందరూ ఇక్కడే ఉంటారా లేక వెళ్లి వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఈ రోజు మెనూ ప్రకారం ఆహారం వండడం జరిగిందా అని పరిశీలించారు.. రోజు మెనూ



ప్రకారం భోజనం రుచిగా పెడుతున్నార అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నన భోజనాన్ని కలెక్టర్ రుచి చూసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం, కూరగాయలు, వంట సరుకులను పరిశీలించారు. కూరగాయలు , గుడ్లు ఫ్రెష్ గా ఉన్నాయా లేవా అని పరిశీలించారు.ఆర్వో వాటర్ ఫిల్టర్ ను వాటర్ యొక్క క్వాలిటీని రెగ్యులర్ గా చెక్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ వెంకటమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి - జి రావ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

## 2005 – మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి

## కొండమడుగు నర్సింహ్మా, జెల్లెల్ల పెంటయ్య పిలుపు



**భువనగిరి, మార్చి 05(ప్రభాత సూర్య ):** మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి – జి రావ్ జి చట్టాన్ని రద్దు చేసి, 2025 – మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, పని ప్రదేశాల్లో కార్మికులకు మౌలిక వసతులు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని కోరుతూ మార్చి 2వ తేదీన రామన్నపేట ఎండిఓ ఆఫీసు ముందు నిర్వహిస్తున్న " మహా ధర్నా " లో ఉపాధి హామీ కార్మికులు , వ్యవసాయ కూలీలు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా , జిల్లా ఉపాధ్యక్షులు జెల్లెల్ల పెంటయ్య పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 2వ తేదీన ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రామన్నపేట ఎండిఓ ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న " మహా ధర్నా" ను జయప్రదం చేయాలని రామన్నపేట, వెల్లంకి గ్రామాల్లోని ఉపాధి హామీ ప్రదేశానికి సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ్మా , పెంటయ్య లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్రామీణ పేదల బతుకు దెరువును జి రామ్ జి చట్టం దెబ్బతీసిందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాది గ్రామీణ పేదలకు జీవించే హక్కు, బతికే ఆధారము, బేరం ఆడేశక్తి ఇచ్చిందని అన్నారు. కొత్త చట్టంలో హక్కులు లేవుని, హామీ లేదని, భద్రత అసలే లేదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీ ఉపాధి హామీ స్థానంలో కార్పొరేట్ల లాభాల పథకము తీసుకొచ్చారని అన్నారు. పాత చట్టము ప్రజలకు ఉపయోగపడితే మోడీ తెచ్చిన జిరాంజీ చట్టము గ్రామీణ ధనిక వర్గాలకు, భూసాములకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జీరాంజి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులు ఎండకు ఎండుతూ నిలువ నీడ లేక, తాగడానికి నీళ్లు లేక, చేసిన పనికి వారం వారం డబ్బులు రాక, కూలి ఎంతొస్తుందో కూడా తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు. రామన్నపేట మండలంలో గత సంవత్సరము నుండి పే స్లిప్ ఇవ్వరు, జాబు కార్డులో నమోదు చేయరు ఇదేమని అడిగితే పట్టించుకునే నాథుడే ఉండడుని అన్నారు. కొంతమంది ఏపీవోలు జిల్లాలో పది సంవత్సరాల నుండి ఒకే మండలంలో పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్టసుఖాలను, వారి యొక్క సమస్యలను పట్టించుకునే విధంగా లేరని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని, అధికారులను మార్చాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 2న రామన్నపేట ఎండిఓ ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న మహాధర్నాలో పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ, పెంటయ్యలు కోరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల నాయకులు, ఉపాధి హామీ కార్మికులు కూరెల్ల నరసింహ చారి, హనుమంతు, బాలరాజు, నరేందర్, సోములు, లెనిన్, మల్లేష్, రాములు, సురేందర్, మహేష్, స్వామి, సంతోష్, హరీష్, బాబురావు, రజిత, రేణుక, శంకరమ్మ, భాగ్య, మమత, పార్వతమ్మ, కవిత, లక్ష్మమ్మ, పూలమ్మ, చంద్రకళ, సునీత, పూజిత తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా గంగపురం సాయి గౌడ్

## ప్రధాన కార్యదర్శి గా మందుగుల సాయికిరణ్





**సంస్థాన్ నారాయణపురం, మార్చి 05(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఫోటో ఒవీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గంగాపురం సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మందుగుల సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఉదావత్ దినేష్, కోశాధికారిగా నీళ్ల శివ,ప్రచార కార్యదర్శిగా నూతి సైదులు, సహాయ కార్యదర్శిగా నీళ్ల కిరణ్,చిలివేర్ శేఖర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, ఎస్కే పాషా, కొండ శ్రీకాంత్, ఓరుగంటి లింగస్వామి,అలాగే ఫోటో గ్రాఫర్స్ నీళ్ల రాజు గౌడ్,వంగరి సాయి,బొంగు మధు,మొగిలిపాక రఘుపతి తదితరులు పాల్గొన్నారు

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**రాజాపేట, మార్చి 05(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లారాజాపేట, మండలంలోని సింగారం గ్రామానికి చెందిన రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988– 89 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థి రేగొండ వరదరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం విషయం తెలుసుకున్న ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు తోటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సర్పంచ్ కొండా ప్రమీలపాండరి, మాజీ సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి, నాయకులు కడవెరుగు శ్రీశైలం, జాప నర్సింలు, బాల నరసయ్య, ఎరువ సత్తిరెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ? బేటీ బచావో బేటీ పఢవో

**మిర్యాలగూడ , మార్చి 5:-( ప్రభాత సూర్య) :** ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని గాంధీ నగర్ సెక్టార్ లో జడ్పీహెచ్ఎస్ ఇఎంలో సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు గురువారం బేటీ బచావో బేటి పడావో(బీబిబిపి) కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ఆన్ గర్ల్ చైల్డ్ పై పిల్లలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు .పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులు అందజేశారు. సూపర్వైజర్ నజీమ బేగం మహమ్మద్ మాట్లాడుతూ ఆడపిల్లలు ఈ మధ్యకాలంలో మొబైల్ లో అనేకరకాల యాప్స్ లలో ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పేరిట ఎన్నో మోసాలకు గురి అవుతూ తనువును కూడ చాలిస్తున్నారన్నారు.దీనికి కారణం తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలకు లొంగిపోవద్దన్నారు. ఇలాంటి ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకుండా 100 కు కాల్ చేసి అక్కడి సమాచారాన్ని పోలీస్ వారికి చేరవేయాలని ఆలాగే బాల్యవివాహలను అరికట్టాలని, ఆడపిల్లలకు 18సంవత్సరాలు , మగపిల్లలకు 21 వ సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యేంత వరకు వివాహలు చేయరాదన్నారు. అలా చేసిన వివాహలను బాల్య వివాహాలు అంటారు. అలాంటి బాల్యవివాహాలకు పాల్పడిన వారికీ చట్ట పరమైన శిక్ష లకు అర్హులు అవుతారని , ఆడపిల్లల్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత, అలాగే ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయన్నారు. ఆడపిల్లలు వద్దనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయాలన్నారు. అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 100లకు కాల్ చేసి తెలపాలని గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, ఆడపిల్లల చదువు గురించి, ఆడపిల్లల భద్రత గురించి, అక్రమ దత్తత గురించి,పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలని, బాల్య వివాహాలు చేసుకోకూడదని , అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నజీమ బేగం మహమ్మద్ జడ్పీహెచ్ఎస్ ఇంగ్లీష్ మీడియం హెడ్ మాస్టర్ విజయకుమారి, టీచర్లు సుకన్య, జ్యోతి, స్కూల్ స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ యల్లమ్మ వాణి, సైదమ్మ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు

# పోచమ్మ గుడి వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహణ



**ఆలేరు, మార్చి 05 ప్రభాత సూర్య :** ఆలేరు పట్టణ ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలేరు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్, సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల సంపత్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం శనివారం (మార్చి 7, 2026) ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆలేరు పట్టణంలోని పోచమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేయనున్నారు.ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ బొట్ల చాణక్య నేతృత్వంలోని స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించనుంది. వివిధ రకాల సాధారణ వ్యాధులతో పాటు రక్తపోటు, షుగర్, శ్వాస సంబంధిత సమస్యలు తదితర అనేక ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా వైద్య సలహాలు అందించనున్నారు. కొంతమంది రోగులకు అవసరమైన మందులు కూడా ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల సంపత్ మాట్లాడుతూ సమాజ సేవే ప్రధాన ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో డాక్టర్ బొట్ల చాణక్య వైద్య బృందం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.పట్టణంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అందుకే ఆలేరు పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.సమాజ సేవలో భాగంగా సంఘమిత్ర సేవా సమితి తరచూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు వెల్లడించారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి..

**ఆలేరు మార్చి 5 ప్రభాత సూర్య...** ఆలేరు మండలం కేంద్రంలో గురువారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ లోఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు . పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. హాజరు వివరాలు,సీసీ కెమెరా పని తీరు, త్రాగు నీరు, వైద్య సదుపాయంల గురించి అడిగి తెలుసు కున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు, తాసిల్దార్ ఆంజనేయులు , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అధ్యాయక బృందం ,ఆశా వర్కర్లు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అనురాగ్ జయంతి ను సన్మానిస్తున్న చైర్పర్సన్ బాలమణి



**ఆలేరు,మార్చి05(ప్రభాత సూర్య):** ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ నిమిత్తం విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్‌ను ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పట్టణంలో ఉన్న మౌలిక వసతుల అవసరాల గురించి కలెక్టర్‌కు వివరించారు.పట్టణ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పలు కీలక పనులకు జిల్లా పరిపాలన నుంచి అవసరమైన సహకారం అందించాలని చైర్‌పర్సన్ కోరారు. ముఖ్యంగా రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు మున్సిపాలిటీ తరఫున చేపడుతున్న చర్యలను కూడా కలెక్టర్‌కు వివరించారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 05(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఈరోజు సీసీ రోడ్ల పనులకు కొబ్బరికాయ కొట్టి పానులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి , గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డ్ నెంబర్లు పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్ , కట్ల వనజ భాస్కరాచారి, సభావత రఘునాయక్, సింగం బిక్షపతి, బల్గురి శివసాగర్ , కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చిలుకూరు అంజయ్య, చిలుకూరి శ్రీనివాస్, సిపిఐ నాయకులు దోర్నాల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, సింగం కృష్ణ, బద్దం గిరి గౌడ్, ఎండి హర్షద్, వెంకటేష్ గుప్తా, బానోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ...

ఆలేరు మార్చి 5 ప్రభాత సూర్య .. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా, సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకున్నప్పుడే యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం రోజున ఆలేరు మండలం లో గల అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఏ టి సి లో గల వివిధ రకాల కోర్స్ ల గురించి ప్రిన్సిపాల్ ను అడిగి ఉన్నారు.విద్యార్థులతో పాటు ట్రైనర్లతో శిక్షణ పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఈ సెంటర్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, అందరూ రెగ్యులర్ గా వస్తున్నారా లేదా



తెలుసుకున్నారు., ఇక్కడ ట్రైనింగ్ పూర్తి చేసిన తర్వాత విద్యార్థులకి ఇంటర్న్షిప్ కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సెంటర్ లో ఉన్న మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్,ఆటోమేషన్ ,ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, అడ్వాన్స్ సి ఎన్ సి మిషనింగ్ టెక్నీషియన్,వంటి కోర్సులు పై విద్యార్థులకి ఇస్తున్న శిక్షణ ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆలేరు ఐ టి ఐ ని పరిశీలించారు. ఇక్కడ నేర్పిస్తున్న కోర్సుల గురించి అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండి, సరి కొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటితే ఎంతో స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రక్త క్యాన్సర్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ పై అవగాహన : డాక్టర్ కరుణ కుమార్

**కాజీపేట, మార్చి 05(ప్రభాత సూర్య):** రక్త క్యాన్సర్ బ్లడ్ క్యాన్సర్ గురించి ప్రజల్లో ఇంకా అనేక అపోహలు ఉన్నాయని, సరైన సమయంలో పరీక్షలు, చికిత్స తీసుకుంటే చాలా మంది రోగులు పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని ప్రముఖ హీమటాలజిస్ట్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వైద్యుడు డాక్టర్ కరుణ కుమార్ తెలిపారు. హనంకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు రక్త క్యాన్సర్ లక్షణాలు చాలా సార్లు సాధారణ అనారోగ్య లక్షణాల్లా కనిపిస్తాయని చెప్పారు. రక్త క్యాన్సర్ సాధారణ లక్షణాలుతరచుగా జ్వరం రావడం, తీవ్ర అలసట లేదా బలహీనత, తరచుగా ఇన్ఫెక్షన్లు రావడ, బరువు తగ్గడం శరీరంలో గడ్డలు లింఫ్ నోడ్స్ పెరగడం, తరచుగా రక్తస్రావం లేదా నీలి మచ్చలు రావడంఈ లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా హీమటాలజిస్ట్‌ను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రారంభ దశలో గుర్తించడం ఎంతో ముఖ్యమురక్త క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ఫలితాలు చాలా మెరుగ్గా ఉంటాయని ఆయన తెలిపారు. కాబట్టి ఆరోగ్యంపై సందేహాలు ఉన్నప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను




సంప్రదించాలని సూచించారు. అవగాహన పెరగాలి ప్రజల్లో రక్త క్యాన్సర్ మరియు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ గురించి సరైన అవగాహన పెరగడం చాలా అవసరమని, అపోహలను నమ్మకుండా నిపుణుల సలహా తీసుకోవాలని డాక్టర్ కరుణ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ కాల్వ నరేష్, అసిస్టెంట్ మేనేజర్లు రాజకుమార్, స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి పురంలో వైభవంగా శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం 8వ వార్షికోత్సవం

## అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి: మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్



**గండిపేట్ : ప్రభాత సూర్య :** అత్తాపూర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్, పరిధిలోని పద్మశాలి పురంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయ 8వ వార్షికోత్సవం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారికి విశేష అభిషేకాలు, అలంకరణలు చేశారు. లోక కల్యాణార్థం అర్చకుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్ విచ్చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోచమ్మ అమ్మవారి కృపతో ఈ ప్రాంత ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు . ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ అన్న వితరణ గావించారు. భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వడ్డించి నిర్వాహకులు తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాశీగారి యాదగిరి, యంజాల మహేష్ రాజ్ , ఏర్వ సత్యనారాయణ, రుద్రాల మహేష్, బొల్ల వెంకటేష్, బొల్ల లక్ష్మినారాయణ, సారంగా రవి, సంగ్గిశెట్టి రవి, బసప్ప, ఏలాప్ప, కొంపల్లి జగదీష్, దొంత రాజు, కోట శ్యాం కుమార్, సామల యాదయ్య, సోమయ్య, గోంత్యాల శ్రీనివాస్, యంజాల శేఖర్, మదనాల నరసింహరాజు, కాశీ గారి వెంకటేష్, ఎర్ర నవీన్ తదితరులతో పాటు శివ మార్కండేయ భజన మండలి సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తులు







# విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులకు 30 రోజులు పని దినాలు కల్పించాలి

### ఉద్యోగ భద్రత, వేతనాలు పెంచాలని మీటర్ రీడర్ల డిమాండ్

### ఫేక్ ఆర్డర్ కాపీతో బెదిరింపులకు పాల్పడుతున్న ఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ అధికారులు

**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులకు 30 రోజులు పని దినాలు కల్పించాలని ఇబ్రహీంపట్నం డివిజన్ తుర్కయంజాల్, ఇంజాపూర్ సెక్షన్ మీటర్ రీడర్ లు పేర్కొన్నారు.గురువారం ఆటోనగర్ లోని సరూర్ నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులు మహా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల ద్వారా ఫీస్ రేట్ పద్ధతిన స్పాట్ బిల్లింగ్ మీటర్ రీడర్ లుగా పని చేస్తున్నామన్నారు.మీటర్ రీడర్ లకు ఉద్యోగ భద్రత కల్పించి, సమాన వేతనాలు పెంచాలన్నారు.5 రోజులుగా ధర్నా చేస్తున్నా ఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఫేక్ ఆర్డర్ కాపీ చూపించి పనిలో చేరాలని ఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ అధికారులు తమపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. వెంటనే పనిలో చేరి బిల్లులు వసూలు చేయాలని, లేకపోతే పనిలో నుంచి తొలగిస్తామని డివిజన్ డీఈ, ఏడీ, ఏఈలు తమను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెలగమల్ల గణేష్, పవన్, సభ్యులు శివ,రాకేష్, శ్రీకాంత్,ప్రవీణ్,నవీన్,శ్రీధర్,వి. శివ,గణేష్,సురేష్,నర్సింహా, బాల కృష్ణ,దేవులాల్,మోహన్, సతీష్,కశిరం,రాజు,వినోద్, ఎస్ అనిల్,రాజకుమార్,టి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి





## వి.బి.జి రామ్ జి రద్దు చేయాలి

## వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా

## రామన్నపేట ఎంపీడీఓ కార్యాలయం ముందు వ్యకస మహాధర్నా

**రామన్నపేట, మార్చి 05(ప్రభాత సూర్య ):** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామీణ పేదలకు ఉపాదిని దూరం చేసేందుకే విబిజి రాంజీ ని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అన్నారు. ఇటీవల మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన బేబీ రాంజీ ని రద్దుచేసి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కనీస వేతనం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని రామన్నపేటలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి కూలీలతో మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాది హామీ చట్టాన్ని సమూలంగా మార్పు చేసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధిని అందించి ఆర్థిక వెసులుబాటు కల్పించే బాధ్యత నుండి తప్పించుకోవడం కోసమే పేరు మార్చిందని అన్నారు. ఉపాధి హామీ చట్టం కోట్లాది గ్రామీణ పేదలకు జీవించే హక్కు, బతికే ఆధారము, బేరం ఆడేశక్తి ఇచ్చిందని అన్నారు. కొత్త చట్టంలో హక్కులు లేవని, హామీ లేదని, భద్రత అసలే లేదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీ ఉపాధి హామీ స్థానంలో కార్పొరేట్ల లాభాల పథకము తీసుకొచ్చారని అన్నారు. పాత చట్టము ప్రజలకు ఉపయోగపడితే మోడీ తెచ్చిన జిరాంజీ చట్టము గ్రామీణ ధనిక వర్గాలకు, భూసాములకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జీరాంజి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులు ఎండకు ఎండుతూ నిలువ నీడ లేక, తాగడానికి నీళ్లు లేక, చేసిన పనికి వారం వారం డబ్బులు రాక, కూలి ఎంతొస్తుందో కూడా తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు. రామన్నపేట మండలంలో గత సంవత్సరము నుండి పే స్లిప్ ఇవ్వరు, జాబు కార్డులో నమోదు చేయరు ఇదేమని అడిగితే పట్టించుకునే నాధుడే ఉండడుని అన్నారు. కొంతమంది ఏపీవోలు జిల్లాలో పది సంవత్సరాల నుండి ఒకే మండలంలో పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్టసుఖాలను, వారి యొక్క సమస్యలను పట్టించుకునే విధంగా లేరని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని, అధికారులను మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిపంపుల, దుబ్బాక గ్రామ సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నర్సింహా, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బోయిని ఆనంద్, గన్నేబోయిన విజయభాస్కర్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి, కందుల హనుమతు, జంపాల అండాలు, కల్లూరి నగేష్, మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,మండల కమిటి సభ్యులు ఆవనగంటి నగేష్,ఎండీ రషీద్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల నాయకులు ఆవనగంటి స్వామి, గోగు లింగస్వామి,గుండాల ప్రసాద్,పల్లె సత్యం,పుట్టల ఉదయ్,కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఐలయ్య యాదవ్

**హైదరాబాద్, మార్చి05(ప్రభాత సూర్య):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ హైదరాబాద్ అసెంబ్లీలో కలిశారు .కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజ్యసభ కాండిడేట్స్ అభిషేక్ మహాన్వి ,వెశీ నరేందర్ రెడ్డి లకు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు .రాజ్యసభ సభ్యులుగా వెశీ నరేందర్ రెడ్డి అభిషేక్ మాన్వి ఎంపిక పట్ల ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

## చిన్ననాటి స్నేహితులతో కలిసి కావడి సంతోష్ జన్మదిన వేడుకలు



**ఆలేరు, మార్చి 5 ప్రభాత సూర్య:** ఏకలవ్య యువజన సంఘం ఆలేరు మండల ఉపాధ్యక్షుడు కావడి సంతోష్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం తన చిన్ననాటి మిత్రులతో కలిసి ఆనందంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంతోష్‌కు మిత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుగ్గ నవీన్, శర్బనాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సైదాపురం సురేష్, బీజేపీ నాయకులు సుదగాని ఉదయ్ కిరణ్, కాంగ్రెస్ నాయకులు సుదగాని నవీన్, బోడ నరేష్ తదితరులు పాల్గొని సంతోష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కామ్రేడ్ కారింగ్ ల స్వామికి విప్లవ జోహార్లు అర్పించిన సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు..



**ఆలేరు మార్చి 5 ప్రభాత సూర్య:** యాదగిరిగుట్ట మండలం మల్లా పురం గ్రామ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ కార్యకర్త కామ్రేడ్ కారింగ్ ల స్వామి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్),స్థానిక నాయకులు పార్థివ దేహం పై పూలమాలలు వేసి, రెండు నిముషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించి విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి,సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ లు మాట్లాడుతూ,కామ్రేడ్ కారింగ్ ల స్వామి సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు.కూలీ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో,యాదగిరిగుట్ట మండలం లో సాగిన అనేక ప్రజా ఉద్యమాలలో క్రియాశీలక కార్యకర్తగా పాల్గొనడం జరిగిందని అన్నారు. విప్లవం పట్ల,ప్రజల పట్ల అత్యంత గౌరవంగా మెదిలాడని తెలిపారు. 1978-79 ప్రాంతంలో అమరుడు కామ్రేడ్ బంద్రు నర్సింహులు,ఆ తర్వాత కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి తదితరుల నాయకత్వంలో దున్నే వారికే భూమి పోరాటాలు అనేకం జరుగగా ఆ పోరాటాలలో కామ్రేడ్ కళ్లెం బాలయ్య తో కలిసి కామ్రేడ్ స్వామి ముందువరుసలో ఉన్నాడని అన్నారు. వ్యవస్థ,సమాజం అంటే అందరూ సమానత్వంతో గర్వంగా జీవించాలే తప్ప అసమానతలు,శ్రమ దోపిడి అనేది ఉండకూడదని,దుక్కులు దున్ని మొక్కలు నాటి పంటలు పండించే రైతులకు గిట్టుబాటు ధరలు,సౌకర్యాలు ఉండాలని,అంతిమంగా భూములు అందరూ కలిగి ఉండాలని,అందుకు దున్నే వారికే భూమి పోరు కొనసాగాలని,అపుడే ప్రజలు గౌరవంగా తలెత్తుకొని జీవిస్తారని కామ్రేడ్ కారింగుల స్వామి గంటాపథంగా చెప్పేవాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,స్థానిక పార్టీ నాయకులు మోటె అంజయ్య,మరియు కళ్లెం బాల్ నర్సయ్య,పెద్దమ్మల బాలయ్య, పెద్దమ్మల రాములు, దూసరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## సుర్వి శంకరయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన-దండుగుల నగేష్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 05(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన సుర్వి శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా(10000) పదివేల రూపాయలను అందజేసిన దండుగుల నగేష్ .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల రమేష్ ,వార్డు మెంబర్లు ఆరుట్ల రాజు,మాజీ వార్డ్ మెంబర్లు సుర్వి దయాకర్,వెంకటాచారి, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బోడ శివ, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు బోడ రాజు సుర్వి నరేష్,సుర్వి కుమార్, మొగుదాల యాదయ్య, సప్పిడి నర్సిరెడ్డి,మొగుదాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...





**ఆలేరు మార్చి 5 ప్రభాత సూర్య...** ఆలేరు లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో ఉన్న సౌకర్యాలు, సిబ్బంది గురించి తెలుసుకున్నారు. వివిధ విభాగాలను ఆసుపత్రిలో తిరుగుతూ పరిశీలించారు. ఓపికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఆలసత్వం ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ , డాక్టర్ సమీరా , డాక్టర్ విజయభాస్కర్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** నేలకొండపల్లి ఎంపీవో చిప్పా శివ కుమార్తె వివాహం ఖమ్మం నగరం బైపాస్ రోడ్డు వాసిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగింది. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను కానుకగా అందించి, వారు “నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి” అని దీవించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అధికారులు పలు గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాల్సిందే

**హైదరాబాద్ మార్చ్ 5:** హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై ఇటీవల నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు పెద్ద వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై తీవ్ర చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ నటి వరలక్ష్మీ శరత్ కుమార్ తాజాగా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఏ దుస్తులు వేసుకోవాలనేది పూర్తిగా వారి వ్యక్తిగత నిర్ణయమని, దానిపై ఇతరులు తీర్పు ఇవ్వడం సరైంది కాదని ఆమె అన్నారు. మీకొక చెల్లి ఉంటే ఆమె షార్ట్ వేసుకుని బయటకు వెళ్తే రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా? మహిళల డ్రెస్సింగ్‌ను ఎందుకు తప్పుబడతారు? ఒక అమ్మాయి బ్రా స్ట్రాప్ అనుకోకుండా బయటకు కనిపిస్తే అది పెద్ద తప్పు చేసినట్లుగా లేదా ప్రపంచమే అంతమైపోయినట్లుగా ఎందుకు చూస్తారని ఆమె ప్రశ్నించారు. బ్రా అనేది కేవలం ఒక ఇన్నర్‌వేర్ మాత్రమేనని, అది మహిళలకు సాధారణమైన మరియు అవసరమైన వస్త్రమని ఆమె స్పష్టం చేశారు వరలక్ష్మీ శరత్ కుమార్. మగవారి దుస్తులతో పోల్చుతూ కూడా వరలక్ష్మి ఒక ఉదాహరణ ఇచ్చారు.మగవారు జీన్స్ ప్యాంట్ వేసుకుని వంగినప్పుడు వారి లోదుస్తులు కనిపించడం సాధారణమేనని, కానీ దాన్ని చూసి ఎలాంటి మహిళా వారిపై అఘాయిత్యాలకు పాల్పడదు కదా అని ఆమె అన్నారు. మరి మగవారి విషయంలో అభ్యంతరం లేకపోతే, మహిళల విషయంలో మాత్రమే ఎందుకు విమర్శలు వస్తున్నాయో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ఈ విధమైన ద్వంద్వ వైఖరి సమాజంలో మారాల్సిన అవసరం ఉందని వరలక్ష్మి స్పష్టం చేశారు. మహిళల దుస్తులను విమర్శించడం కంటే, మనుషుల ఆలోచనలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం అత్యంత ముఖ్యమని, వారి వ్యక్తిగత స్వేచ్ఛను అందరూ గౌరవించాలని ఆమె అన్నారు. ప్రస్తుతం వరలక్ష్మీ శరత్ కుమార్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. కొందరు ఆమె అభిప్రాయాలను సమర్థిస్తుండగా, మరికొందరు భిన్నంగా స్పందిస్తున్నారు. అయితే మహిళల హక్కులు, స్వేచ్ఛలపై ఈ చర్చ మళ్లీ ప్రధాన అంశంగా మారింది.

# ప్రశ్నే పురోగతికి సోపానం

## గీతంలో జాతీయ సైన్స్ దినోత్సవంలో సీసీఎంబీ పూర్వ డైరెక్టర్ మోహన్ రావు వ్యాఖ్య






పటాన్చెరు మర్చి 5 ప్రభాత సూర్య : మండలం లోని ప్రశ్నించే స్ఫూర్తి, ఉత్సుకత శాస్త్రీయ పురోగతికి సోపానాలని బిట్స్ పిలాని–హైదరాబాదు బయోలాజికల్ సైన్సెస్ విభాగాధిపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎమెరిటస్, హైదరాబాదులోని సెల్యులార్, మాలిక్యులర్ బయాలజీ కేంద్రం (సీసీఎంబీ) పూర్వ డైరెక్టర్ సీహెచ్. మోహన్ రావు అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గురువారం ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కీలకోపన్యాసం చేశారు. సర్ సి.వి. రామన్ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశం అపారమైన జ్ఞానం, ప్రతిభను కలిగి ఉన్నప్పటికీ, వాస్తవ ప్రపంచ సమస్యలకు జ్ఞానాన్ని అనుసంధానించడంలో విఫలమవుతున్నామని ఆవేదన వెలిబుచ్చారు. పరిశీలన, విమర్శనాత్మక ఆలోచన, ఆవిష్కరణలను విద్యార్థులు పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. దేశం యొక్క శాస్త్రీయ వృద్ధికి అర్థవంతంగా దోహదపడటానికి పరిశోధన అవకాశాలు, ఫెలోషిప్ లు, డాక్టోరల్ అధ్యయనాలను చురుకుగా చేపట్టాలని డాక్టర్ మోహన్ రావు హితవు పలికారు. 'సైన్స్ లో భారతీయ మహిళలు -- వికసిత్ భారత్ ను ఉత్ప్రేరకపరచడం' అనే స్ఫూర్తిదాయకమైన ఇతివృత్తంతో, దేశ శాస్త్రీయ పురోగతిని రూపొందించడంలో పరివర్తనాత్మక పాత్ర పోషించిన మార్గదర్శక భారతీయ మహిళా శాస్త్రవేత్తల విశేష కృషిని గౌరవించేందుకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. మొక్కల సైటోజెనెటిక్స్ లో తన మార్గదర్శక కృషికి పేరుగాంచిన ప్రముఖ వృక్షశాస్త్రజ్ఞురాలు ఎడవలేత్ కక్కట్ జానకి అమ్మాల్; 19వ శతాబ్దంలో, సామాజిక అడ్డంకులను ఛేదించి మనదేశపు భారతదేశపు మొట్టమొదటి మహిళా వైద్యురాలిగా నిలిచిన ఆనందిబాయి గోపాల్ రావ్ జోషి; సేంద్రీయ రసాయన శాస్త్రానికి చేసిన అద్భుతమైన కృషికి భారతీయ విశ్వవిద్యాలయం నుంచి సైన్స్ డాక్టరేట్ పొందిన తొలి మహిళ అసిమా ఛటర్జీ; భారతదేశంలో వాతావరణం, వాతావరణ పరిశోధనలను గణనీయంగా అభివృద్ధి చేసిన అన్నా మణి వంటి విశిష్ట మహిళా శాస్త్రవేత్తలకు ఈ వేడుకలలో నివాళులర్పించారు. తొలుత, ప్రొఫెసర్ మోహన్ రావు గీతంలోని ప్రతిష్టాత్మక మూర్తి ల్యాబ్ (అనువాద చౌరవలపై బహుళ విభాగ పరిశోధనా విభాగం)ను సందర్శించారు. సహకార పరిశోధన ద్వారా ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించే క్రాస్–డిసిప్లినరీ థింక్ ట్యాంక్ గా పనిచేయడం దీని లక్ష్యం. ఈ సందర్శనలో భాగంగా, డాక్టర్ మోహన్ రావు బయోటెక్నాలజీ, ఫుడ్ ఇంజనీరింగ్ లాబొరేటరీని కూడా ప్రారంభించారు. ఆ తరువాత లైఫ్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఫార్మసీ విభాగాల అధ్యాపకులతో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం విశిష్ట ఆచార్యులు డాక్టర్ ఎస్. చంద్రశేఖర్, డాక్టర్ బి.వి.ఆర్.టాటా, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్, సెయింట్ జోసెఫ్, స్ఫూర్తి, ప్రగతి డిగ్రీ కళాశాలల నుంచి 500 మంది డిగ్రీ విద్యార్థులు ఈ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతదేశపు మార్గదర్శక మహిళా శాస్త్రవేత్తల వారసత్వాన్ని ప్రతిబింబించడానికి, అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం యొక్క దార్శనికతకు దోహదపడటానికి, వారి నిబద్ధతను పురుద్ఘాటించడానికి ఈ వేడుకలు విద్యార్థులకు ఒక శక్తివంతమైన వేదికను అందించాయి. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# లింగోజిగూడెం జడ్పీహెచ్ఎస్ లో స్వయం పాలన దినోత్సవం





చౌటుప్పల్,మార్చి 5, ప్రభాత సూర్య : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యం సాధిస్తారని ప్రధానోపాధ్యాయుడు కూరేళ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం లింగోజిగూడెం గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వఅనుభవాన్ని పొంది ఉపాధ్యాయులగా తమ అనుభవాన్ని తోటి విద్యార్థులతో పంచుకున్నారు . అనంతరం పాఠశాల ఉపాధ్యాయు లు విద్యార్థులకు స్వయం పాలన యొక్క ప్రాముఖ్యత, బాధ్యతలు నాయకత్వ గుణాల గురించి వివరించారు. విద్యార్థులు ఒకరోజు ప్రధానోపాధ్యాయులుగా వైష్ణవి, దెవొ గా రాణి, కలెక్టర్ గా మహిమ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు స్వయం పాలన ప్రాముఖ్యత, బాధ్యతలు,నాయకత్వ లక్షణాలు అలవడుతాయని తెలిపారు. విద్యార్థుల వేషధారణ పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి,అరుణ, పురుషోత్తమ చారి, విజయలక్ష్మి,బండి అనిల్ కుమార్,దేవేందర్, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారంపై రుణాలు తీసుకున్న వారిని మోసం చేసిన ప్రైవేట్ ఫైనాన్స్ మేనేజర్ అరెస్టు

**రూ. 4లక్షలు స్వాధీనం.. డిఎస్పీ రాజశేఖర్ రాజు**



**మిర్యాలగూడ , మార్చి 5:-( ప్రభాత సూర్య)** మిర్యాలగూడ పట్టణములో ముత్తుట్ ప్రైవేట్ ఫైనాన్స్, మిర్యాటగూడలో బ్రాంచ్ మేనేజర్ గా పని చేస్తు వేర్వేరు గోల్డ్ ఫైనాన్స్ లలో గోల్డ్ లోన్ రిలీజ్ చేసుకునేందుకు వచ్చే బాదితుల నుండి నమ్మించి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు తన అక్కౌంట్ లో వేసుకొని మోసం చేసే వ్యక్తి అరెస్ట గురించి నిందితుడైన లోడంగి యాదగిరి నివాసం భీమనపల్లి గ్రామం, మాడ్గులపల్లి మండలం, నల్గొండ జిల్లా మిర్యాలగూడ నాగార్జున కాలేజీలో డిగ్రీ వరకు చదివాడన్నారు. చదువు అనంతరం మొదటగా మణప్పురం గోల్డ్ స్సీ ప్రైవేట్ లిమిటెడ్ హైదరబాద్ లో జూనియర్ ఆఫీసర్ గా సుమారు 2సంవత్సరాలు పని చేశాడన్నారు. తర్వాత 2017 సంవత్సరంలో మిర్యాలగూడకు వచ్చి, 2019 నుండి ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మిర్యాలగూడ నందు అసిస్టెంట్ మేనేజర్ గా పని చేసినాడు. తర్వాత తిరిగి 2023 నుండి ముత్తుట్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మిర్యాలగూడ టౌన్ లో చేరి బ్రాంచ్ మేనేజర్ గా 2024 నుండి పని చేస్తున్నాడు. తన వృత్తిలో బాగంగా గోల్డ్ షాప్ నడిపే వ్యక్తులు తన ముత్తుట్ ఫైనాన్స్ వద్దకు వస్తూ ఎక్కువ మొత్తములో డబ్బులు కస్టమర్ లపై పెట్టి లోన్స్ రిలీజ్ చేపించి బంగారము కొంటూ వుంటారు. అలా వారితో పరిచయం చేసుకొని మండల శంకర్ అనే వ్యక్తి తన వద్దకు గోల్డ్ రిలీజ్ కు రాగా సోల్లేటి కనకాచారి ద్వారా మదూరి ఉపేంద్రదారిని పరిచయం చేసుకొని కొంత బంగారం బ్యాంక్ నుండి విడిపించి అమ్ముటకు గాను రూ.9,60,000లను యాదగిరి తన అక్కౌంట్ కు ఎలాగైనా వేయించుకోవాలనే దురుద్దేశంతో సదరు శంకర్ కు కరెంట్ అకౌంట్ లేదని ఉపేంద్రదారికి మాయమాటలు చెప్పి అతన్ని నమ్మించి ఆ మొత్తం రూ.9,60,000లు రూపాయలను తన అకౌంట్లో వేయించుకున్నాడన్నారు. అక్కౌంట్ లో డబ్బులు పడగానే సదరు వ్యక్తి గోల్డ్ రిలీజ్ ప్రాసెస్ కొరకు బ్యాంకుకు వెళ్ళగా అక్కడ నిందితుడు తన అక్కౌంట్ లో వున్న డబ్బును లోన్ అక్కౌంట్ కి సెండ్ చేయకుండా ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు పాస్వర్డ్ కొడుతూ ఈరోజు ప్రాసెస్ అవ్వట్లేదు రేపు రండని చెప్పడంతో తన మాటలను నమ్మి బాదితులు వెళ్ళిపోయిన తరువాత అలా మోసం చేసి మొత్తాన్ని తన అక్కౌంట్ లో వేసుకొని వాటిని క్రికెట్ బెట్టింగ్ లో పెట్టాడన్నారు. ఈ విషయమై ఉపేంద్రదారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారన్నారు. గతంలో కూడా సదరు యాదగిరి సుధీర్ కుమార్ అనే వ్యక్తిని ఇదే విధముగా నమ్మించి మోసం చేశారు. డిఎస్పీ కె.రాజశేఖర్రాజు మిర్యాలగూడ పర్యవేక్షణలో మిర్యాలగూడ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.నాగభూషణ రావు దర్యాప్తు చేసి డబ్బులు మోసం చేస్తున్న సదరు లోడంగి యాదగిరిని అరెస్టు చేశారు. మిర్యాలగూడ డివిజన్ మాడ్గులపల్లి మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన లోడంగి యాదగిరి ముత్తుట్ ఫైనాన్స్ మాజీ మేనేజర్ అని తెలిపారు. నిందితుడి నుండి రూ.4లక్షలు(నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) వివో 5 స్వాదినం చేసుకున్న మ్మన్నారు. కేసును చేదించి నేరస్తున్ని పట్టుకున్న ఇన్స్పెక్టర్ ఎం.నాగభూషణరావు, ఎస్ఐ ఏ.సైదిరెడ్డి, హెచ్సి రాజారాం, పీసీలు వీరబాబు, నర్సింహ, ప్రసాద్ మొదలుగు వారిని రాజ శేఖర రాజు అభినందించారు. ఇలాంటి వ్యక్తులపట్ల ప్రజలు అపరిమత్తంగా ఉండాలని కోరారు.



# విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహ రెడ్డి**



**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆకాంక్షించారు. ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ వార్డు పరిధిలోని రాగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తొర్రూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 10వ తరగతి విద్యార్థులకు టీమ్ ఏఎన్ఆర్ ఆధ్వర్యంలో ఈరోజు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విలువైన సూచనలు చేశారు. పదో తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలక దశ అని, క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన రైటింగ్ ప్యాడ్స్ మరియు పెన్నులను అందజేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,టీమ్ ఏఎన్ఆర్ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ..



మాదాపూర్ ప్రభాత సూర్య : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంచార్జీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా డివిజన్లోని పార్టీ బలోపేతం, పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,బిక్షపతి ముదిరాజ్ , రాహుల్ , నీలేష్, అఖిల్, శ్రీకాంత్, బంటీ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అమెరికాతో భారత ప్రభుత్వం ఒప్పందం వల్ల ఆహార భద్రతకు ముప్పు



**మిర్యాలగూడ మార్చి 5:- (ప్రభాత సూర్య):** భారత ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వల్ల రైతులు దివాలా తీస్తారని, గొడ్డలి పెట్టని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికాతో భారత దేశం ఒప్పందం వల్ల రైతులు ఆత్మహత్యలకు దారి తీస్తుందని, రైతాంగం దివాలా తీస్తారని, ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఆయన జోస్యం చెప్పారు. అమెరికా ఇచ్చిన విత్తనాలతోనే దేశ రైతులు వ్యవసాయం చేయాల్సి వస్తుందని, రైతు ఉత్పత్తులను వారు ఇష్టారాజ్యంగా కొంటారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా అమెరికా ఉత్పత్తులను, విత్తనాలు దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు. జాతీయగ్రామీణ ఉపాధి పథకం కింద 100 రోజులు గ్రామినా వ్యవసాయ కూలీలకు పని కల్పించక పోగా క్రమక్రమంగా మోడీ నిర్వీర్యం చేస్తున్నారని అసరోపించారు. కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచనున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ రైతాంగా, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 24న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్ లు పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి అధిక దిగుబడులు పొందాలి





**రైతులు సేంద్రియ పద్ధతులను అనుసరించాలి**

**పకృతి వ్యవసాయం పైన అవగాహన సదస్సు...**

**మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్,మార్చి 05, ప్రభాత సూర్య :** రైతులంతా సేంద్రీయ పద్ధతులను అనుసరిస్తూ పంటలు పండించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు.గురువారం ప్రకృతి వ్యవసాయంపైన మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ ,ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి , పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... తంగడపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకొని రైతులందరూ సేంద్రీయ పద్ధతులను అనుసరించాలని కోరారు.రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి అధిక దిగుబడిని పొందాలని అన్నారు. అనంతరం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ... రైతులందరూ వాడే విత్తనాలు దేశ విత్తనాలు సేకరించి వాటిని ఉపయోగించవలసిందిగా కోరారు. సేంద్రియ పద్ధతిలో ఒక రైతు కనీసం 10 గుంటల పొలంలోనైనా తన ఇంటికి సరిపడా వరి ధాన్యాన్ని పండించవలసిందిగా కోరారు. పెట్టుబడికి సంబంధించి ఇతర రసాయనాల మీద ఆధారపడకుండా, జీవామృతం రైతులే తయారు చేసుకుని వాడవల్సిందిగా కోరారు. యూరియా వాడకం తగ్గించి దానికి బదులు వేప పిండి వాడటం వలన వరి పైరు కంకులు మొత్తం ఒకేసారి రావడం జరుగుతుందని అలాగే చీడపీడల ఉధృతి తగ్గుతుంది అని తెలిపారు. అనంతరం వ్యవసాయ మండల అధికారి మాట్లాడుతూ.. రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలని, అధికంగా ఎరువులు పురుగు మందులు వాడడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని భూమి సారం తగ్గుతుందని తద్వారా పంట దిగుబడులు తగ్గుతున్నాయని అన్నారు. రైతులు జీవామృతం, ఘన జీవామృతం వేస్ట్ డీకంపోజర్ వంటి పద్ధతులు ఉపయోగిస్తూ ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు తెలిపారు. పెద్ద కొండూరు గ్రామానికి సంబంధించిన వాకిటి రజిత రైతు గత పది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న విధానాన్ని, మెలుకువలను, సేంద్రియ విధానంలో తనకు గల అనుభవాన్ని తోటి రైతులకు తెలిపారు. రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు,ఊదరి యాదయ్య, ఆలే శ్రీలత చిరంజీవి,తంగడపల్లి గ్రామ రైతులు,కృషి సఖీస్, వ్యవసాయవిస్తరణ అధికారులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలు అందజేసిన సర్పంచ్ బోడిగె లింగస్వామి

వలిగొండ ;మార్చి 05 (ప్రభాత సూర్య): వలిగొండ మండల కేంద్రంలోని లింగరాజుపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి ఆనవాయితీగా ఆడపడుచు పెళ్లి కానుకగా నూతన వస్త్రాలను అందజేశారు. అదేవిధంగా గురువారం రోజున బోడిగే లింగస్వామి గ్రామ సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిగా గంధమల్ల శేఖర్ పుష్పమ్మ గార్ల కుమార్తె శ్వేత నూతన వధూవరులనుఆశీర్వదించి పట్టు వస్త్రాలు సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగరాజు పల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీరుసీసాతో యువకుడిపై సోదరుల దాడి

**హత్యయత్నం కేసు నమోదు**

మిర్యాలగూడ , మార్చి 5:- (ప్రభాత సూర్య ) : మిర్యాలగూడ పట్టణం లోని సుందర్ నగర్ కాలనీలో బీరు సీసాతో యువకుడి పై దాడి ఘటన బుధవారం రాత్రి జరిగింది. ఒన్ టౌన్ సీఐ ఎం.నాగభూషణరావు తెలిపిన వివరాల ప్రకారం సుందర్ నగర్ కాలనీ కి చెందిన ఎల్లూరి అఖిల్ అనే యువకుడు వీధిలో నడుచుకుంటూ వస్తుండగా అదేకాలనీకి చెందిన అన్నదమ్ములు పందిరి ఆకాష్, వికాస్ లు హోలీ రోజు జరిగిన పాత గొడవ దృష్టిలో ఉంచుకొని అఖిల్ ని దుర్భాషలాడి గొడవ పడ్డారు. పారి పోయెందుకు యత్నించిన అఖిల్ పై ఆకాష్ బీరు సీసాతో దాడి చేసి మెడపై పొడిచి హత్యాయత్నం చేశాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న చెరుకుపల్లి సురేష్ బైకుపై బాదితుణ్ణి రక్షించి ఆస్పత్రికి చేర్చాడు. గురువారం బాధితుని ఫిర్యాదు మేరకు నిందితులపై హత్యయత్నం క్రింద కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచినట్లు సీఐ తెలిపారు .

## నాగచైతన్యకు తప్పిన ప్రమాదం..

హైదరాబాద్ ప్రసాద్స్ ఐమ్యాక్స్‌లో జరిగిన 'వృషకర్మ' ఈవెంట్‌లో హీరో నాగచైతన్యకు ప్రమాదం తప్పింది. స్టేజీపై ఆయన కూర్చున్న కుర్చీ అకస్మాత్తుగా వెనక్కి విరిగిపోగా, సెక్యూరిటీ సిబ్బంది వెంటనే పట్టుకోవడంతో గాయాలు కాలేదు. ఈ ఘటనతో కంగారుపడిన అభిమానులను చూసి, చైతన్య చిరునవ్వుతో 'తాను బాగున్నానంటూ' సైగ చేసి స్పీచ్‌ను కొనసాగించారు.

## రాఘవ సంస్థ మైనింగ్ ప్లాంట్ ను సీజ్ చేయాలి


హైదరాబాద్: మంత్రి పొంగులేటి రాఘవ కన్స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్ ప్లాంట్ను సీజ్ చేయాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ డిమాండ్ చేసారు. ఓఆర్ఆర్ కి ఒక కిలోమీటర్ దూరంలో ఉంది. దీనికి ఎలాంటి పర్మిషన్స్ లేవు, 111 జీవో ఉంది.. ఇవన్నీ పెట్టుకుని ఇష్టారాజ్యంగా అక్రమ మైనింగ్ చేస్తున్నారు . ఈ భూమిని వెంటనే దళిత బిడ్డలకు ఇచ్చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఇప్పటి వరకి వీళ్లు క్రష్ చేసిన మెటల్ ద్వారా వచ్చిన డబ్బులను ఫైన్ ద్వారా రికవరీ చేయాలి . ఎవరైతే ఈ అక్రమ మైనింగ్ చేస్తున్నారో వాళ్ల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. -

## తొర్రూరు కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట

పాలకుర్తి: నియోజకవర్గంలో కాంగ్రెస్ లో వర్గపోరు మరోసారి బయటపడింది. కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఓడిపోయిన కౌన్సిలర్ అభ్యర్థుల సంచలన వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్లుగా పోటీ చేసిన అభ్యర్థులు పొనుగోటి సోమేశ్వర్ రావు, పంజా కల్పన, జలగం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ నాయకుల వల్లే మేము ఓడిపోయాం. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకిరాల హరిప్రసాద్, కిశోర్ రెడ్డిలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపిటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాలి అంటే కోవర్టులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కోవర్టులంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. వారి సస్పెన్షన్ వరకు పోరాటం ఆపమని హెచ్చరించారు.

## ఉచితంగా క్యాపులు పంపిణీ

హోళగుంద, మండల కేంద్రంలో గురువారం స్థానిక నేతాజీ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ఉచితంగా క్యాపులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు సుధారాణి, కబీర్ సాబ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సభ్యులు మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో విద్యార్థులందరికీ ఉచితంగా క్యాపుల పంపిణీ చేయడం జరిగిందన్నారు.అనంతరం మండల విద్యాధికారులు మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు ఎండలో తిరిగేటప్పుడు ఈ యొక్క క్యాప్ లను తప్పకుండా ధరించాలని తెలియజేశారు.అదేవిధంగా ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.


రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం సాక్షితో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.హైదరాబాద్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలో ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.భట్టి విక్రమార్కకుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి కాసేపు గడిపారు.

# అంతా బెల్టు మయం

**పుట్టగొడుగులా బెల్ట్ షాపులు.**

**కన్నెత్తి చూడని ఎక్సైజ్ పోలీసులు.**

**ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు.**



**సి.బెళగల్ మార్చి 5:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. స్వయాన ముఖ్యమంత్రి పల్లెలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే తాటతీస్తానని హెచ్చరించిన మారని బెల్ట్ షాపులు తీరు మార్చుకోవడం లేదు .దీన్నంతటికి ముఖ్య కారణం ఎక్సైజ్ పోలీస్ శాఖల వైఫల్యమే నని అర్థమవుతుంది. బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుంది. ఈ బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకం దారులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో కిరాణం షాపు ముసుగులో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. గ్రామాలలోని వివిధ రాజకీయ పార్టీల అండదండలతో బెల్ట్ షాపులు ఏకంగా వేలం పాట నిర్వహించి బెల్ట్ షాపులు నిర్వహించేందుకు అనుమతులు ఇస్తున్నారు. ఈ బెల్టు షాపుల దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా వ్యాపారం సాగడంతో ప్రతి గ్రామంలో కనీసం 3 నుండి5 బెల్ట్ షాపులు అక్రమంగా మద్యం షాపులునిర్వహిస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వాడవాడలా వీధి వీధిలో కిరాణం తదితర వ్యాపారం ముసుగులో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ప్రజల నుండి సొమ్ము దండుకుంటున్నారు. అలాగే కొన్ని గ్రామాలకు అయితే ఏకంగా వైన్ షాపుల నుండి ప్రత్యేక వాహనాలతో బెల్ట్ షాపుల నిర్వహకుల దగ్గరకే వైన్ షాపుల యజమానులు మద్యం సరఫరా చేస్తున్నారు. దీంతో మద్యం ప్రియులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కిరాణ షాపుల్లోనే బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అందిన కాటికి దోచుకుంటున్నారు. ముఖ్యంగా గాంధీ జయంతి, స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవ రోజులలో కూడా వైన్ షాపులు మూసివేసిన గాని ఈ బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు జరుగుతుంటాయి. గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుండగా గ్రామాలలో ఉండే స్త్రీలు, యువతులు మద్యం దారుల నుండి అసౌకర్యాలకు గురి అవుతున్న అధికారులలో మాత్రం చలనం లేదు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ పోలీసులు గాని అధికారులు గానీగ్రామాలలో నిర్వహిస్తున్న బెల్టు షాపుల వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇకనైనా అధికారులు బెల్ట్ షాపుల నిర్వహకులపైఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## నితీశ్ కుమార్ అవకాశవాద రాజకీయాలకు ఇది పరాకాష్ట

**ప్రస్తుత రాజకీయ పరిస్థితికి ఆయనే కారణమని మండిపడ్డ రోహిణి ఆచార్య**

పాట్నామార్చ్ 5: రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీహార్ సీఎం నితీశ్ కుమార్‌పై ఆర్జేడీ మాజీ నాయకురాలు రోహిణి ఆచార్య మండిపడ్డారు. బీజేపీ చేతిలో ఆయన కీలుబొమ్మ అని విమర్శించారు. మిత్రులను మోసం చేసినందుకు తగిన మూల్యం చెల్లించుకున్నారని ఆరోపించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి ఓటమి నేపథ్యంలో జరిగిన కలహాల వల్ల లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య ఆ పార్టీతోపాటు కుటుంబంతో తెగదెంపులు చేసుకున్నారు.కాగా, నితీశ్ కుమార్ రాజ్యసభకు పోటీ చేయడంపై తాజాగా ఎక్స్ పోస్ట్‌లో ఆమె స్పందించారు. బీజేపీ చేతిలో ఆయన కీలుబొమ్మగా మారారని రోహిణి ఆచార్య విమర్శించారు. రాజకీయ భాగస్వాములను పదే పదే 'ద్రోహం' చేయడం వల్ల కలిగే పరిణామాలను ఆయన ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.మరోవైపు నితీశ్ కుమార్ పట్ల బీజేపీ చెడుగా ప్రవర్తించిందని, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయమని ఆయనను బలవంతం చేసిందని రోహిణి ఆచార్య ఆరోపించారు. నితీశ్ ప్రస్తుత రాజకీయ పరిస్థితికి ఆయనే కారణమని మండిపడ్డారు. నితీశ్ కుమార్ అవకాశవాద రాజకీయాలకు ఇది పరాకాష్ట అని, తగిన మూల్యం చెల్లించుకున్నారని ఎక్స్ పోస్ట్‌లో ఆమె విమర్శించారు.

## ఏఐసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ డా. అనిల్ జైహింద్ యాదవ్ కు ఘన స్వాగతం

హైదరాబాద్ మార్చ్ 5 : ఏఐసిసి ఓబీసీ విభాగం చైర్మన్ డా. అనిల్ జైహింద్ యాదవ్ అధికారిక పర్యటనలో భాగంగా గురువారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొననున్నారు.హైదరాబాద్ విమానాశ్రయంలో ఆయనకు ఓబీసీ నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అల్లా రామకృష్ణ, అధ్యక్షులు -- ఆల్ ఇండియా ఓబీసీ ఇంటెలెక్చువల్ ఫోరం; గౌడ్ కిరణ్ కుమార్, జాతీయ అధ్యక్షులు డా. కేతూరి వెంకటేష్, తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ కన్వీనర్; రాజేష్, తెలంగాణ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్; అలాగే ఓబీసీ నాయకులు మధు బాబు, డా. అరుణ్ కేతన్ తదితరులు ఆయనను ఆహ్వానించారు.ఈ పర్యటనలో భాగంగా డా. అనిల్ జైహింద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ నిర్వహించే పలు కార్యక్రమాలలో పాల్గొనడమే కాకుండా, ఓబీసీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, మేధావులు మరియు వివిధ బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమై సామాజిక న్యాయం, ప్రతినిధిత్వం మరియు వెనుకబడిన వర్గాల సాధికారతపై చర్చించనున్నారు.

## ప్రాణం తీసిన కర్రల మంచె..!

**ముగ్గురు మృతి..ఇద్దరికి తీవ్ర గాయాలు**

హైదరాబాద్: టోలిచౌకీలో నిర్మాణంలో ఉన్న భవనం గోవా కర్రలు విరిగి కిందపడ్డాయి. గోవా కర్రలు సరిగా ఏర్పాటు చేయించకపోవడంతో విరిగి పడ్డాయి. దీంతో వాటిపై నిలబడి పనులు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు మృత్యువాత పడ్డారు. ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. టోలిచౌకి అల్ హస్నాత్ కాలనీలో భవన నిర్మాణ పనులు చేస్తూ ఐదు అంతస్తుల ఎత్తు నుంచి ఐదుగురు కార్మికులు కిందపడ్డారు. ట్లో ముగ్గురి మృతి చెందారు.

## లక్ష్మీ తాండ గ్రామ కర్బరీగా రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక

తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలోని గల లక్ష్మీ తాండ గ్రామ కర్బరీగా (గ్రామ పెద్దగా) రమావత్ రాజు నాయక్ ను గ్రామ గిరిజనులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గతంలో గ్రామ కర్బరీగా ఉన్న రామావత్ రాముడు అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుమారుడు రామావత్ రాజు నాయక్ ను బుధవారం రోజున గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ



# ఫంకీ క్లోజింగ్ కలెక్షన్లు...

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మించిన చిత్రం ఫంకీ. విశ్వక్‌సేన్, కాయదు లోహర్‌లు జంటగా నటించగా.. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వం వహించారు. వీకే నరేష్, వీటీవీ గణేష్, సంపత్ రాజ్, ఈశ్వరి రావు, రఘుబాబు, మురళీధర్ గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్షన్ చేశారు.. నవీన్ నూలి ఎడిటర్‌గా, సురేష్ సారంగం సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13వ తేదీన ఫంకీ మూవీ వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఫంకీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? బ్రేక్‌ఈవెన్ టార్గెట్ ఎంత? విశ్వక్‌సేన్ మూవీకి క్లోజింగ్ కలెక్షన్స్ ఎంత? ఫంకీకి లాభమెంత? నష్టమెంత? అనేది పరిశీలిస్తే...నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యునరేషన్, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ ఖర్చులు కలిపి ఫంకీ సినిమాకు దాదాపు 25 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. ఇక ఈ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ విషయాన్ని పరిశీలిస్తే.. నైజాం థియేట్రికల్ రైట్స్ 4 కోట్ల రూపాయలు, సీడెడ్ థియేట్రికల్ రైట్స్ 1.25 కోట్ల రూపాయలు, ఆంధ్రా థియేట్రికల్ రైట్స్ 5 కోట్ల రూపాయలు చొప్పున తెలుగు రాష్ట్రాల్లో 10.25 కోట్ల రూపాయల బిజినెస్ చేసింది ఫంకీ. కర్ణాటక ం రెస్టాఫ్ ఇండియా థియేట్రికల్ రైట్స్ 75 లక్షల రూపాయలు, ఓవర్సీస్ థియేట్రికల్ రైట్స్‌ను మోక్షా మూవీస్ 2 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. దాంతో వరల్డ్ వైడ్‌గా ఫంకీ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ 13 కోట్ల రూపాయల మేర చేసింది. విశ్వక్‌సేన్ మూవీ లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 14 కోట్ల రూపాయల షేర్, 28 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.

# విష్ణు విన్యాసానికి లైన్ క్లియర్..




శ్రీవిష్ణు నటించిన 'మృత్యుంజయ్', 'విష్ణు విన్యాసం' చిత్రాలు ఒకే రోజు వ్యవధిలో విడుదల కానుండటంతో ట్రేడ్ వర్గాల్లో టెన్షన్ నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఈ క్లాష్‌ను నివారించడానికి మేకర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మృత్యుంజయ్ చిత్రాన్ని వాయిదా వేశారు. కొత్త విడుదల తేదీని ప్రకటించారు. మరోవైపు విష్ణు విన్యాసం సినిమాను ఒక రోజు ముందుగా రిలీజ్ చేస్తున్నారు. దీనివల్ల శ్రీవిష్ణు ఒక సినిమా ప్రమోషన్స్ ముగించుకుని, మరో సినిమా ప్రచారానికి సమయం కేటాయించే అవకాశం లభించింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన రెండు సినిమాలు ఒకే సమయంలో, ఒక్క రోజు గ్యాప్ లో విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న మృత్యుంజయ్.. 28న విష్ణు విన్యాసం మూవీని రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అఫిషియల్ గా అనౌన్స్ చేశారు. ఇలా ఒకే హీరోకి చెందిన రెండు చిత్రాలు ఒకేసారి థియేటర్లలోకి రావడం అనేది చాలా అరుదుగా జరుగుతుంది. అందుకే గత కొన్ని రోజులుగా 'శ్రీవిష్ణు ఒం శ్రీవిష్ణు' అంటూ పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి. అయితే ఇలాంటి సంకట పరిస్థితి నుంచి శ్రీవిష్ణు బయటపడ్డారు. గతంలో నందమూరి బాలకృష్ణ నటించిన బంగారు బుల్లోడు, నిప్పురవ్వ సినిమాలు ఒకే రోజు రిలీజ్ అవ్వగా.. వాటిల్లో ఒకటి హిట్టవ్వగా, మరొకటి ఫ్లాప్ అయింది. ఆ తర్వాత నాని నటించిన ఎవడే సుబ్రమణ్యం, జెండాపై కపిరాజు చిత్రాలను ఒకే రోజు విడుదల చేశారు. అందులో ఒకటి మాత్రమే సక్సెస్ సాధించింది. దీంతో మృత్యుంజయ్ ఒ విష్ణు విన్యాసం సినిమాల మధ్య పోటీ ఏర్పడుతుందని తెలియడంతో, రెండింటిలో ఏది ప్రేక్షకాదరణ దక్కించుకుంటుందో అని ట్రేడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆ రెండు సినిమాల్లో ఒకటి వాయిదా పడింది.



# పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను

ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రియ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషం, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి అస్సీ మూవీకి 40 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. టీజర్, ట్రైలర్ తదితర ప్రమోషనల్ కార్యక్రమాలతో అస్సీ మూవీకి ఓ మాదిరిగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.



# స్టార్ హీరోహీరోయిన్లకు మించిన క్రేజ్

ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్దతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్దతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట. ఇప్పుడు ఈ విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.